https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక




సంపుటి - 02 | సంచిక -231 | తెలంగాణ | గురువారం | తేదీ: 15.01.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3

# బీసీలకు 31.4 శాతం కోటా

## మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు.. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల

### 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు రిజర్వేషన్ల ప్రకటన

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14

తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించి వార్డులు, చైర్‌పర్సన్ మరియు మేయర్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పురపాలక శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి ఈ మేరకు జీవో నంబర్ 14ను జారీ చేశారు. మొత్తం 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మహిళా విభాగాల వారీగా పదవుల కేటాయింపును స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీలకు డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయడం విశేషం. ఈ రిజర్వేషన్లలో భాగంగా మున్సిపాలిటీల్లో బీసీలకు 31.4 శాతం, కార్పొరేషన్లలో 30 శాతం సీట్లు కేటాయించారు. దీని ప్రకారం 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 38 చైర్మన్ పదవులు దక్కగా, అందులో సగం (19) బీసీ మహిళలకు కేటాయించారు. అలాగే 10 కార్పొరేషన్లలో మూడు మేయర్ పదవులు బీసీలకు రిజర్వు అయ్యాయి. ఇందులో రెండు బీసీ జనరల్‌కు, ఒకటి బీసీ మహిళకు దక్కనుంది. 2019 తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం మహిళా రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుంటూ వార్డులు, డివిజన్ల వారీగా పూర్తి జాబితాను ప్రభుత్వం వెల్లడించింది. 2లో..






# ముగ్గురు జర్నలిస్టులు అరెస్ట్

- ఐఏఎస్ మహిళా అధికారిపై కథనం ప్రసారం కేసులో సీసీఎస్ పోలీసుల దూకుడు
- ఎన్టీవీ ఆఫీస్‌లోనూ సోదాలు

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14

మహిళా ఐఏఎస్ అధికారిపై అనుచిత కథనాలు ప్రసారం చేసిన కేసులో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చర్యలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్‌తో పాటు రిపోర్టర్ సుధీర్‌ను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఫిర్యాదు మేరకు ఈ నెల 10న సీసీఎస్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ఎన్టీవీతో పాటు మరో 10కి పైగా టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ మీడియా సంస్థల ప్రతినిధుల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. విచారణలో భాగంగా ఎన్టీవీ కార్యాలయంలో పోలీసులు సోదాలు నిర్వహించి, కథనాలకు సంబంధించిన స్క్రిప్టులు, ఒక సీపీయూను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ రమేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. ఆయన బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతోనే ఈ అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిలను కూడా అదుపులోకి తీసుకుని సీసీఎస్ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించారు.

## బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా

- ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై పోలీసుల తీరుపై కేటీఆర్ ఫైర్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. 2లో..





# రైలుపై కూలిన క్రేన్.. 30 మంది మృతి

- థాయ్‌లాండ్‌లో ఘోర రైలు ప్రమాదం..
- రైలుపై నిర్మాణంలో ఉన్న క్రేన్ కూలడంతో ఘటన
- ప్రమాదంపై థాయ్‌లాండ్ ప్రభుత్వం విచారణకు ఆదేశం

సిఖియో : థాయ్‌లాండ్‌లో బుధవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న హైస్పీడ్ రైల్వే లైన్‌కు చెందిన భారీ క్రేన్ ఒకటి ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై కూలిపోవడంతో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే, బ్యాంకాక్‌కు ఈశాన్యంగా సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని నఖోన్ రచాసిమా ప్రావిన్స్ లోని సిఖియో జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. 2లో..

# 600 కుక్కల సామూహిక హత్యాకాండ



- ఐదుగురు సర్పంచులపై కేసు నమోదు
- నివ్వెరపరుస్తున్న మాచారెడ్డి ఘటన..
- నిందితుల కోసం ఆరా తీస్తున్న ఎన్జీవో ప్రతినిధులు

2లో..

సిద్దిపేట టైమ్స్, కామారెడ్డి, జనవరి 14

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో సుమారు 600 కుక్కలను విషప్రయోగంతో హతమార్చిన ఘటన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ దారుణానికి సంబంధించి ఐదుగురు సర్పంచులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామాల్లో ప్రజలను కుక్కల బెడద నుంచి రక్షించాలనే ఉద్దేశంతో అంతర్గతంగా చేసిన ఈ పని, ఇప్పుడు సర్పంచుల మెడకు చుట్టుకుంది. 'స్ట్రే యానిమల్ ఫౌండేషన్' ప్రతినిధులు ఈ విషయాన్ని పక్కా ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. మూగజీవాల పట్ల ఇంతటి క్రూరత్వానికి పాల్పడటంపై జంతు ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరో వ్యక్తిని బలిగొన్న చైనా మాంజా

- సంగారెడ్డిలో చైనా మాంజాకు ఉత్తరప్రదేశ్ వాసి బలి
- హైదరాబాద్‌లో ఏఎస్సై సహా పలువురికి తీవ్ర గాయాలు
- మాంజా ఘటనలపై మానవ హక్కుల కమిషన్ తీవ్ర స్పందన

సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిషేధిత చైనా మాంజా ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. సంగారెడ్డి జిల్లాలో బుధవారం జరిగిన ఈ దుర్ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అవిదేశ్ (35) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అవిదేశ్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా గాలిపటం దారమైన చైనా మాంజా అతడి మెడకు చుట్టుకుంది. దీంతో గొంతుకు తీవ్రమైన గాయం కావడంతో అధిక రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 2లో..



# రెండో వన్డేలో భారత్ ఓటమి

- ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం

2లో..

రాజ్‌కోట్ : భారత్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో కివీస్ సిరీస్‌ను11తో సమం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ తొలి వన్డేలో గెలిచిన సంగతి తెలిసిందే. ఇక ఫలితాన్ని తేల్చే మూడో వన్డే ఆదివారం ఇండోర్‌లో జరుగుతుంది.

# చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రూ.16.27 కోట్లు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం అదనంగా రూ.16.27 కోట్ల పరిపాలన అనుమతులు జారీ అయినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గతంలో రూ.33 కోట్ల నిధులు చేనేత కార్మికులు రుణమాఫీ గ్రహీత అకౌంట్స్ లో జమ చేయుటకు ఆయా జిల్లాలకు ఈ నిధులను విడుదల చేసినట్టు ఆయన తెలిపారు. 2లో..



# బరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిగిరి కొండలు
- పొన్నాంబలమేడుపై మూడుసార్లు కనిపించిన దివ్యజ్యోతి

2లో..

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
గురువారం, హైదరాబాద్
15-01-2026
http://siddipettimes.com





# రైలుపై కూలిన క్రేన్.. 30 మంది మృతి

- థాయ్‌లాండ్‌లో ఘోర రైలు ప్రమాదం..
- రైలుపై నిర్మాణంలో ఉన్న క్రేన్ కూలడంతో ఘటన
- ప్రమాదంపై థాయ్‌లాండ్ ప్రభుత్వం విచారణకు ఆదేశం

**సిఖియో :** థాయ్‌లాండ్‌లో బుధవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న హైస్పీడ్ రైల్వే లైన్‌కు చెందిన భారీ క్రేన్ ఒకటి ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై కూలిపోవడంతో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే, బ్యాంకాక్‌కు ఈశాన్యంగా సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని నఖోన్ రచాసిమా ప్రావిన్స్‌లోని సిఖియో జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో, బ్యాంకాక్ నుంచి ఉబాన్ రచాథాని ప్రావిన్స్‌కు వెళ్తున్న స్పెషల్ ఎక్స్‌ప్రెస్ నెం.21 రైలుపై క్రేన్ కూలింది. ఈ రైలులో ప్రమాద సమయంలో 195 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. క్రేన్ బలంగా ఢీకొట్టిన ధాటికి రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వెంటనే మంటలు చెలరేగి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. హైడ్రాలిక్ కట్టర్ల సహాయంతో బోగీలలో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసి, క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. "ఈ ప్రమాదంలో 30 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు" అని నఖోన్ రచాసిమా ప్రావిన్షియల్ పోలీస్ చీఫ్ థాచాపోన్ చిన్నవాంగ్ మీడియాకు ధ్రువీకరించారు. మృతుల సంఖ్యపై తొలుత భిన్నమైన నివేదికలు వెలువడినప్పటికీ, చివరకు పోలీసులు 30 మంది మరణించినట్లు స్పష్టం చేశారు. థాయ్‌చైనీస్ హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా ఈ క్రేన్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఘటనపై థాయ్‌లాండ్ రవాణా శాఖ మంత్రి ఫిఫత్ రచాకిత్‌ప్రకార్న్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని స్టేట్ రైల్వే ఆఫ్ థాయ్‌లాండ్ ను ఆయన ఆదేశించారు.

# బీసీలకు 31.4 శాతం కోటా

**మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు**
**రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల**
**121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు రిజర్వేషన్ల ప్రకటన**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14**




రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లు, మేయర్, చైర్‌పర్సన్ పదవుల కేటాయింపును ఖరారు చేస్తూ ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి బుధవారం జీవో నంబర్ 14ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, మహిళలకు ఏ కేటగిరీలో ఎన్ని స్థానాలు దక్కుతాయో స్పష్టమైన లెక్కలను ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌లో పొందుపరిచింది. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన స్థానాలను కేటాయించగా, బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇటీవల సమర్పించిన బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రాధాన్యతలోకి తీసుకున్నారు. ఈ రిజర్వేషన్ల విశ్లేషణ ప్రకారం, బీసీలకు మున్సిపాలిటీల్లో 31.4 శాతం, కార్పొరేషన్లలో 30 శాతం సీట్లను ప్రభుత్వం కేటాయించింది. మొత్తం 121 మున్సిపాలిటీల్లో బీసీ సామాజిక వర్గానికి 38 చైర్మన్ పదవులు దక్కాయి. ఈ 38 స్థానాల్లో సామాజిక సమతుల్యత కోసం 19 పదవులను బీసీ జనరల్‌కు, మరో 19 పదవులను బీసీ మహిళలకు రిజర్వు చేశారు. అలాగే 10 ప్రధాన కార్పొరేషన్ల విషయానికి వస్తే, బీసీలకు 3 మేయర్ పదవులను కేటాయించారు. ఇందులో ఒకటి బీసీ మహిళకు, రెండు బీసీ జనరల్ అభ్యర్థులకు కేటాయించినట్లు ప్రభుత్వం పేర్కొంది. 2019 తెలంగాణ మున్సిపల్ చట్టం నిబంధనల ప్రకారం జనరల్ మహిళలకు కూడా రిజర్వుడు స్థానాల సంఖ్యను ఖరారు చేశారు. ప్రభుత్వ ప్రకటనతో ఆయా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది.

# ముగ్గురు జర్నలిస్టుల అరెస్ట్

**ఐఏఎస్ మహిళా అధికారిపై కథనం ప్రసారం కేసులో సీసీఎస్ పోలీసుల దూకుడు**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14**

మహిళా ఐఏఎస్ అధికారిపై అనుచిత కథనాలు ప్రసారం చేసిన కేసులో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చర్యలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్‌తో పాటు రిపోర్టర్ సుధీర్‌ను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఫిర్యాదు మేరకు ఈ నెల 10న సీసీఎస్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ఎన్టీవీతో పాటు మరో 10కి పైగా టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ మీడియా సంస్థల ప్రతినిధుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. విచారణలో భాగంగా ఎన్టీవీ కార్యాలయంలో పోలీసులు సోదాలు నిర్వహించి, కథనాలకు సంబంధించిన స్క్రిప్టులు, ఒక సీపీయూను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ రమేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. ఆయన బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతోనే ఈ అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిలను కూడా అదుపులోకి తీసుకుని సీసీఎస్ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించారు. విచారణ అనంతరం పరిపూర్ణాచారికి నోటీసులిచ్చి వదిలేయగా, రమేశ్ మరియు సుధీర్‌లను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మరోవైపు ఈ కేసులో ఛానెల్ సీఈవో రాజశేఖర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసం పోలీసులు వెతుకుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎన్టీవీ కార్యాలయంలో పోలీసులు సోదాలు నిర్వహిస్తున్న సమయంలో తీవ్ర ఉద్రిక్తత, హైడ్రామా చోటుచేసుకుంది. పోలీసుల రాకను నిరసిస్తూ సిబ్బంది నినాదాలు చేయగా, దర్యాప్తుకు సహకరించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై సీపీ సజ్జనార్ స్పందిస్తూ.. తప్పు చేయనప్పుడు భయమెందుకని ప్రశ్నించారు. విచారణకు పిలిచినప్పుడు రాకుండా పారిపోయేందుకు ప్రయత్నించడం వల్లే అరెస్టులు, సోదాలు చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ముఖ్యమంత్రిపై అసభ్య పోస్టులు పెట్టిన కేసులోనూ సిట్ దర్యాప్తు కొనసాగుతోందని ఆయన వెల్లడించారు

# బరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిగిరి కొండలు
- పొన్నాంబలమేడుపై మూడుసార్లు కనిపించిన దివ్యజ్యోతి

**శబరిమల :** కేరళలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శనం అశేష భక్తజన సందోహం మధ్య కనులపండువగా జరిగింది. మకర సంక్రాంతి పుణ్యదినమైన బుధవారం సాయంత్రం 6:30 గంటల తర్వాత పొన్నాంబలమేడు కొండపై మకర జ్యోతి మూడుసార్లు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ అపురూప దృశ్యాన్ని తిలకించిన లక్షలాది మంది భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ చేసిన శరణుఘోషతో శబరిగిరులు మార్మోగిపోయాయి. అంతకుముందు, పందళం రాజప్రాసాదం నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన తిరువాభరణాలను అయ్యప్ప స్వామికి అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక దీపారాధన నిర్వహించారు. ఆ వెంటనే పొన్నాంబలమేడు కొండపై దివ్యజ్యోతి కనిపించడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మకరజ్యోతిని సాక్షాత్తు అయ్యప్ప స్వామి జ్యోతిర్మయ రూపంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ జ్యోతిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరతాయని ప్రగాఢంగా నమ్ముతారు. మకరజ్యోతి దర్శనం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. రద్దీని నియంత్రించేందుకు కొండపైకి పరిమిత సంఖ్యలోనే భక్తులను అనుమతించారు. క్షేత్రానికి రాలేని భక్తుల కోసం పలు టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించాయి. ఏటా మకర సంక్రాంతి నాడు జరిగే ఈ వేడుక కోసం దేశ నలుమూలల నుంచి భక్తులు 41 రోజుల కఠిన దీక్షతో శబరిమలకు చేరుకుంటారు.

# తెలంగాణలో మరో వ్యక్తిని బలిగొన్న చైనా మాంజా

- సంగారెడ్డిలో చైనా మాంజాకు ఉత్తరప్రదేశ్ వాసి బలి
- హైదరాబాద్‌లో ఏఎస్సై సహా పలువురికి తీవ్ర గాయాలు
- మాంజా ఘటనలపై మానవ హక్కుల కమిషన్ తీవ్ర స్పందన

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14**

సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిషేధిత చైనా మాంజా ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. సంగారెడ్డి జిల్లాలో బుధవారం జరిగిన ఈ దుర్ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అవిదేశ్ (35) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అవిదేశ్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా గాలిపటం దారమైన చైనా మాంజా అతడి మెడకు చుట్టుకుంది. దీంతో గొంతుకు తీవ్రమైన గాయం కావడంతో అధిక రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత కొద్ది వారాలుగా హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆదివారం రామాంతపూర్‌లో ఓ అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై) మెడకు మాంజా చుట్టుకుని తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు వైద్యులు 10 కుట్లు వేశారు. మంగళవారం మీర్‌పేటలో 70 ఏళ్ల వృద్ధురాలి కాలికి మాంజా చిక్కుకుని గాయాలయ్యాయి. 2024లో హైదరాబాద్‌లోనే మాంజా కారణంగా విశాఖపట్నంకు చెందిన ఆర్మీ జవాన్ కడితాల కోటేశ్వర్ రెడ్డి (30) మరణించిన ఘటన తెలిసిందే.ఈ వరుస ప్రమాదాలపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇమ్మానేని రామారావు అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. నిషేధిత మాంజా అమ్మకాలను అరికట్టడంలో తీసుకుంటున్న చర్యలపై ఫిబ్రవరి 26లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను ఆదేశించింది. మరోవైపు, నగరంలో చైనా మాంజా విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత నెల రోజుల్లో 132 కేసులు నమోదు చేసి, రూ. 1.68 కోట్ల విలువైన 8,376 మాంజా రీళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో 200 మందిని అరెస్ట్ చేశారు. నిషేధిత మాంజాను అమ్మినా, కొనుగోలు చేసినా జైలు శిక్ష తప్పదని కమిషనర్ సజ్జనార్ గట్టిగా హెచ్చరించారు.

# 600 కుక్కల సామూహిక హత్యాకాండ

- ఐదుగురు సర్పంచులపై కేసు నమోదు
- నివ్వెరపరుస్తున్న మాచారెడ్డి ఘటన..
- నిందితుల కోసం ఆరా తీస్తున్న ఎన్జీవో ప్రతినిధులు

**సిద్దిపేట టైమ్స్, కామారెడ్డి, జనవరి 14**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో సుమారు 600 కుక్కలను విషప్రయోగంతో హతమార్చిన ఘటన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ దారుణానికి సంబంధించి ఐదుగురు సర్పంచులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామాల్లో ప్రజలను కుక్కల బెడద నుంచి రక్షించాలనే ఉద్దేశంతో అంతర్గతంగా చేసిన ఈ పని, ఇప్పుడు సర్పంచుల మెడకు చుట్టుకుంది. 'స్ట్రే యానిమల్ ఫౌండేషన్' ప్రతినిధులు ఈ విషయాన్ని పక్కా ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. మూగజీవాల పట్ల ఇంతటి క్రూరత్వానికి పాల్పడటంపై జంతు ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పొలిమేరలు దాటని ఈ రహస్యం ఎన్జీవోలకు ఎలా చేరిందన్న అంశం ఇప్పుడు సర్పంచులను కలవరపెడుతోంది. అత్యంత గోప్యంగా జరిగిన ఈ విషప్రయోగంపై సమాచారం బయటకు పొక్కడం వెనుక ఎవరి హస్తం ఉందన్న దానిపై వారు ఆరా తీస్తున్నారు. ఫౌండేషన్ ప్రతినిధులకు క్షేత్రస్థాయి సమాచారం అందించిన వ్యక్తి ఎవరు అనే కోణంలో సర్పంచులు ఆయా గ్రామాల్లో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు పోలీసు కేసు, మరోవైపు ఎన్జీవోల నిఘాతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఆ ప్రజాప్రతినిధులు సందిగ్ధంలో పడ్డారు.

# చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రూ.16.27 కోట్లు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం అదనంగా రూ.16.27 కోట్ల పరిపాలన అనుమతులు జారీ అయినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గతంలో రూ.33 కోట్ల నిధులు చేనేత కార్మికులు రుణమాఫీ గ్రహీత అకౌంట్స్ లో జమ చేయుటకు ఆయా జిల్లాలకు ఈ నిధులను విడుదల చేసినట్టు ఆయన తెలిపారు. 1.4.2017 నుంచి 31.3.2024 వరకు లక్ష రూపాయలు చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ కానున్నాయి. మొత్తం 6,784 మంది చేనేత కార్మికులకు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందుతున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు రూ.960 కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో నుంచే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే రూ.896 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఆర్డర్లు వచ్చాయని ఆయన తెలిపారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా 30 వేల మర మగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. రూ.150 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన రూ.290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాల్లో జమ చేశామని ఆయన తెలిపారు. చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత వస్త్ర ప్రదర్శన, వర్కింగ్ క్యాపిటల్ సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంవత్స రంలో జిల్లా సహకార బ్యాంకులు ద్వారా 78 సహకార సంఘాలకు రూ.19 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేశామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా తెలియజేశారు

# బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా

- ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై పోలీసుల తీరుపై కేటీఆర్ ఫైర్

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జనవరి 14**



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. "రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# రెండో వన్డేలో భారత్ ఓటమి

- ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం



రాజ్‌కోట్ : భారత్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో కివీస్ సిరీస్‌ను 11తో సమం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ తొలి వన్డేలో గెలిచిన సంగతి తెలిసిందే. ఇక ఫలితాన్ని తేల్చే మూడో వన్డే ఆదివారం ఇండోర్‌లో జరుగుతుంది. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన కివీస్ 47.3 ఓవర్లలోనే కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. విల్ యంగ్ (87)తో కలిసి డారిల్ మిఛెల్ న్యూజిలాండ్‌కు విజయం సాధించి పెట్టాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన మిఛెల్ 117 బంతుల్లోనే 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో అజేయంగా 131 పరుగులు చేశాడు. అతనికి ఫిలిప్స్ 32 (నాటౌట్) సహకారం అందించాడు.

**శుభారంభం..**

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌లు శుభారంభం అందించారు. ఇద్దరు కుదురుగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. రోహిత్ సమన్వయంతో ఆడగా గిల్ దూకుడును ప్రదర్శించాడు. అయితే 4 ఫోర్లతో 24 పరుగులు చేసిన రోహిత్‌ను క్రిస్టియన్ వెనక్కి పంపాడు. దీంతో 70 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కొద్ది సేపటికే గిల్ కూడా ఔటయ్యాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన గిల్ 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో 56 పరుగులు చేశాడు. ఆ వెంటనే శ్రేయస్ అయ్యర్ (8) కూడా ఔటయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లి (23) పరుగులు చేసి వెనుదిరిగాడు. దీంతో భారత్ 118 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి ఇబ్బందులు పడింది.

**రాహుల్ అజేయ శతకం..**

ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ తనపై వేసుకున్నాడు. అతనికి రవీంద్ర జడేజా అండగా నిలిచాడు. అతని సహకారంతో స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. జడేజా (27) పరుగులు వెనుదిరిగాడు. నితీశ్ కుమార్ (20) అండతో రాహుల్ పోరాటం కొనసాగించాడు. చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన రాహుల్ 92 బంతుల్లోనే 11 ఫోర్లు, ఒక సిక్స్‌తో అజేయంగా 112 పరుగులు చేశాడు. దీంతో భారత్ మెరుగైన స్కోరును నమోదు చేసింది.

# "కార్పొరేట్ కంపెనీల చేతిలో వ్యవసాయం"

**1990 కి పూర్వం భారతదేశ వ్యవసాయం స్వయం సమృద్ధి సాధించి రైతులే శాస్త్రవేత్తలుగా, రైతుల ఇండ్లే విత్తన భాండాగారాలుగా విలసిల్లి వ్యవసాయం మరియు గ్రామాలు ఎవరి మీద ఆధారపడకుండా 'మూడు పూలు ఆరు కాయలుగా' నడిచేవి. హరిత విప్లవంతో పంటలలో దిగుబడి పెరిగిన మాట వాస్తవమే! కానీ రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకం పెరిగింది. 1990 తర్వాత నూతన ఆర్థిక సరళీకృత విధానంతో వ్యవసాయ రంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల రూపంలో విత్తనాల కంపెనీలు, పెస్టిసైడ్స్, ఎరువుల కంపెనీలు, రైస్,ఆయిల్ మిల్లులు, వ్యవసాయ పనిముట్ల తయారు చేసే కంపెనీల రూపంలో వ్యవసాయ రంగంలోకి ప్రవేశించి ఈరోజు ఆ కార్పొరేట్ కంపెనీలన్నీ వ్యవసాయ రంగాన్ని శాసిస్తున్నాయి.**

ఒకప్పుడు ఏ రైతు ఇంట్లో చూసిన అన్ని రకాల విత్తనాలు ఉండే! ఆ రైతు ఇల్లు ఒక విత్తన భాండాగారమే! ఇప్పుడు ఏ రైతు ఇండ్లలో చూసిన బియ్యం బస్తాలు తప్ప ఏ ఒక్క విత్తనం కూడా నిల్వ పెట్టుకోకుండా చేశాయి విత్తన కంపెనీలు... గతంలో రైతులందరి దగ్గర పశు సంపద పుష్కలంగా ఉండి పశువుల నుండి వచ్చే పేడను మరియు చెట్లు చేమల నుండి వచ్చే చెట్ల కొమ్మలను పంటలకు ఎరువులుగా ఉపయోగించి ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం ఆధారంగా పంటలు పండించేవారు. కానీ ఈరోజు ఇంటికి సంబంధించిన కూరగాయలను పెట్టుకోవాలన్నా దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లి విత్తన షాపులలో విత్తనాలు తెచ్చుకొని కూరగాయలు పెడుతున్నాము అంటే కార్పొరేట్ కంపెనీలు మన ఇంట్లో ఉండే విత్తనాలను లాగేసుకొని మన పాలకూర విత్తనాల కోసం పట్నం పోవాల్సి వస్తుంది. ఈరోజు ప్రతి పంట పెట్టడానికి విత్తనాల కంపెనీల మీద ఆధారపడడం, ఆధారపడేటట్లు చేసిన ప్రభుత్వాలు, కార్పొరేట్ కంపెనీలు ప్రజల జీవన విధానాల పైన పెత్తనం సాధిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ మధ్యకాలంలో ఇండిగో విమాన సంస్థ విమానాలను రద్దు చేస్తే విమాన ప్రయాణికులకు ఏ పరిస్థితి వచ్చిందో (ఒక పెళ్లైన కొత్తజంట విమానం రద్దు అయితే ఆన్లైన్లో రిసెప్షన్ చేసుకున్న సంగతి) మనం కళ్లారా చూసాం! వ్యవసాయ రంగంలో వేర్లు పాతుకపోయినా కార్పొరేట్ కంపెనీలు విత్తనాలను,ఎరువులను, పురుగుల మందులను ఒక పంటకు రైతులకు అందించకపోతే మన వ్యవసాయం పరిస్థితి ఏమిటి? సుమారు 145 కోట్ల జనాభాకు కడుపు నిండేది ఎలా అని తలుచుకుంటేనే భయం వేస్తుంది? ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఆవులు, గేదెలు, కోళ్లు, గొర్రెలు, మేకలు సమృద్ధిగా ఉండి వాటి నుండి వచ్చిన పాలు, పెరుగు వెన్న, నెయ్యి, మాంసం పట్టణాలకు,నగరాలకు ఎగుమతి చేసే పల్లెటూర్లు ఇవాళ పట్టణాల నుంచి పల్లెటూర్లకు దిగుమతి అవుతున్నవి అంటే కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయ రంగం పైన ఎంత ప్రభావాన్ని చూపుతున్నాయో! అర్థమవుతుంది. నేటి యువతకు సల్ల,వెన్న అంటే ఏమిటో అవి వేటి నుండి వస్తాయో! దాన్ని ఎట్లా తయారు చేస్తారో కూడా తెలియదు. (సల్ల చేయడం,సల్ల కవ్వం అంటే తెలియదు.)30 సంవత్సరాల క్రితం ఆ గ్రామాలలో రైతులందరికీ దగ్గర పాలిచ్చే బర్రెలు, ఆవులు, ఊరు కోళ్ళు ఉండేవి. కానీ ఇవ్వాలా గ్రామాలలో ఎడ్లను, బర్రెలను,ఆవులను పెంచడానికి రైతులు ఎవరు ఇష్టపడడం లేదు. వాటిని పెంచితే పొద్దంతా వాటితో ఒక మనిషి ఉండాలని, ఒకరోజు కూలి చేసుకుంటా 500 రూపాయలు వస్తాయని దానికంటే షాపులలో కొనుగోలు చేయడం మంచిదని భావించి గ్రామాల నుండి పశు సంపద, పాలు దూరమైనాయి. గ్రామాలలో ఉదయం పాలకేంద్రం వద్ద పాలు లభిస్తే ఒకటి,రెండు గంటల తర్వాత ఊర్లలో పాలు దొరికే పరిస్థితి లేదు! కానీ గ్రామాలలో సైతం కూరగాయలు,పాలు, పెరుగు,మాంసం లాంటి వస్తువులు దొరకక పై వస్తువులన్నీ పట్టణాల నుండి వచ్చి గ్రామీణ ప్రాంతాల దుకాణాలలో 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాలలోని దుకాణాలలో పాలు, పెరుగుతో పాటు బియ్యం బస్తాలు అమ్మడం అంటే కార్పొరేట్ కంపెనీలు ఎక్కడిదాకా విస్తరించాయో మనకు అర్థమవుతుంది.ఒకప్పుడు పంటలను సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేసి పంటలు పండించే వారు. కానీ ఇప్పుడు వ్యవసారంగాన్ని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్, విత్తనాల కంపెనీలు వ్యవసాయ రంగాన్ని ఏలుతున్నాయి. కనీసం రైతులకు కూడా వారి ఇంటికి సరిపోయే పంటలను పురుగుల మందులు, రసాయనిక ఎరువులు లేకుండా పంట పండించుకోలేని స్థితికి రైతులు వచ్చారు. కానీ ఇప్పుడు ఆరోగ్యం పేరుతో సామాజిక అవగాహన ఉన్న మరియు చదువుకున్న సమాజం ప్రకృతి, సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన ఆహార పంటలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యానికి కాపాడుకునే పనిలో పడ్డారు. "చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న" చందంగా మన దేశ వ్యవసాయ రంగం ఉంది. గతంలో ఉండే వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి ఇప్పుడు మళ్ళీ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మల్లాలని ఉపన్యాసాలు ఇస్తూ రైతులకు సూచనలు చేస్తున్నారు సరే! సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయానికి పశుసంపద, సేంద్రియ ఎరువులు దూరం చేసి నేడు రైతులు కూడా పశు సంపదను పెంచడానికి ఎరువుల్ని సేకరించడానికి సిద్ధంగా లేరు. దీనికి తోడు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంతో కొన్ని పంటల వరకు దిగుబడి తక్కువగా వస్తుంది, ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? రైతులే ఎందుకు భరించాలి? ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ తో భూమిలో భూసారం నాశనం అవుతుంది. 2050 వరకు భూమిలో పంటలు పండే పరిస్థితి లేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ పాత పద్ధతిలో వ్యవసాయం చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందా! ఆ పండిన పంటకు రైతులకు లాభసాటి ధర ప్రభుత్వాలు ఇస్తాయా? దిగుబడులు తక్కువ వచ్చినన్ని రోజులు ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్ళించే ప్రయత్నాలు చేస్తే వ్యవసాయంతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలు ఊరుకుంటారా! ఈ కార్పొరేట్ కంపెనీల మీద ఆధారపడ్డ వ్యవసాయం వలన నష్టాలు: పెట్టుబడులు పెరగడంతో రైతుల ఆత్మహత్యలకు పెరుగుతున్నాయి.పెస్టిసైడ్స్ రసాయనకేరువులు వాడ మూలంగా భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోతుంది.వ్యవసాయ రంగం కార్పొరేట్ కంపెనీ మీద ఆధారపడడం.దేశీ విత్తనాలు కనుమరుగవుతున్నాయి.పెస్టిసైడ్స్ వాడడం మూలంగా రోగాల బారిన పడుతున్నాం. ప్రకృతి కలుషితమవుతుంది. క్యాన్సర్, కిడ్నీ, షుగర్, బిపి లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నాం. సంతాన సమస్య కూడా పెరుగుతుంది."Old is gold" అన్నట్లుగా పాత వ్యవసాయ పద్ధతులే సమాజానికి శ్రేయస్కరం."వ్యవసాయం రైతుల చేతిలో ఉండాలి కార్పొరేట్ చేతులలో కాదు".ప్రభుత్వాలే ప్రకృతి సేంద్రియ వ్యవసాయాలకు ప్రోత్సాహాలను ప్రకటించి రైతులను ప్రోత్సహించాలి.



- పులి రాజు,
సామాజిక కార్యకర్త, 9908383567.

# జర్నలిస్టులు ఎంత క్లోజ్ అయినా..."క్లోజ్"

**సాక్షాత్తూ పాలనాధిపతి పేరు పెట్టి పిలిచేంతటి "క్లోజ్" జర్నలిస్టులైనా, తదుపరి సత్వర పీఠం మీద ఉన్న ఉప పరిపాలనాధీశుడికి సదరు ప్రముఖ చానల్ ఓనర్ మరీ క్లోజ్ అయినప్పటికీ, క్లాజ్ (చట్టాల్లో నిర్దిష్ట విభాగం/నిబంధన)ను ముట్టుకొని, పట్టుకొనే పూర్వరంగం ప్రేరేపించాలే కానీ ఆగనే ఆగరు. పండుగల అనుభూతి అనే సెంటిమెంట్ భరిత సున్నితత్వం, సమయం, సందర్భం వగైరా ఏ ఒక్కటీ ఆపలేవు. తెలంగాణలో పాలక పక్షం ఏదైనా జర్నలిస్టుల పట్ల అవ్యాజమైన ప్రేమ, అభిమానం అంటూ ఉండేదీ, లేనిదీ అనుభవంలోనే తెలుస్తుంది. ఒక్క వాక్యంలో పేర్కొనాలంటే పాత్రికేయుల పట్ల పైకి ఎంత చెప్పినా మమ"కారం" ఇమిడే ఉంటుందా? తెలంగాణలో నంబర్ వన్ స్థానం కోసం తపస్సు చేసే ప్రముఖ తెలుగు న్యూస్ చానల్ ప్రసారాల వివిధ దశల్లో సంయమనంలో ఎక్కడ లోటు లేకుండా జాగ్రత్త పడినా ఈ పరిస్థితి ఉత్పన్నం కాకపోయేదే! ఆ ఒక్క అంశంపై వ్యాఖ్యను ఏదో ఒక స్థాయిలో ప్రేక్షకులకు చేరకుండా నిలువరించినా, ఎయిర్ లోకి పోకుండా పరిహరించినా ఈ కలవరం ఉండేది కాదు. ఆల్రెడీ మీడియాలోనూ భిన్న ధ్రువాలు, దృక్పథాలు సెటిలైన తెలంగాణలో ఈ వివాదం మీద సహజంగానే రకరకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కేసు, అరెస్టులు, తనిఖీల వరుస క్రమం ఒక్కసారిగా గంభీరం చేసేసింది. ఫిర్యాదీలు నిశితంగా గమనిస్తున్నారు. సదరు అంశంపై పోలీసు యంత్రాంగంలో కదలికల ముమ్మరం, పాలకుల్లో ప్రస్తుతానికి గుంభనం చూస్తున్నాం. నిజానికి సదరు వార్తా చానల్ పట్ల ప్రస్తుత ప్రభుత్వ మొదటి, రెండో పెద్దలు ఇద్దరికీ కోపతాపాలు ఏమీ లేవనేదే అబ్జర్వేషన్! యజమాని పలుకుబడి, చనువు ప్రకారం ఆ చానల్ కు ఏమంత ఆపద ఉండదనే భావన మరీ వికారం కాబోదు. కానీ, ఎటువంటి పరిస్థితులు, స్థితిగతులు "అనివార్యం" చేశాయో ఏమో? కథనాలు కథనాలుగా ఒక సెక్షన్ మీడియా మాత్రం పరిచేస్తోంది. సరిగ్గా సంక్రాంతి ముంగిట అనూహ్య కుదుపు ఆ చానల్ యంత్రాంగం అనుభవంలోకి వచ్చింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఉనికిలోకి తేవడం, ప్రాథమికంగా ముగ్గురు జర్నలిస్టులను అదుపులోకి తీసుకోవడం, కార్యాలయం తనిఖీల్లో సర్వర్ రూమ్ "క్లోజ్" చేస్తామనే పద శబ్దం ఒకటెనక ఒకటి చకచకా ధ్వనించాయి. అరెస్టు త్రయంలో ఇద్దరు జర్నలిస్టులైతే స్వయానా ముఖ్యమంత్రికీ బాగా తెలిసిన వారే. టైం వస్తే ఎవరి మీదయినా వార్తలు ఎట్లా వస్తాయో, జర్నలిస్టులకూ చిక్కులు అలానే తప్పవా? అనే వేదాంతం పొడసూపుతోంది. ఈ వ్యవహారం మొత్తం ఎలాంటి మలుపులు తీసుకుంటుందో, ముమ్ముందు ఎవరి వంతు వస్తుందో, మరే విధంగానైనా చల్లబడుతుందా? చూడడమే మిగిలింది.**



- ఫైలింగ్:
ఇల్లెందుల దుర్గాప్రసాద్,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
హైదరాబాద్
9440850384

# బుస్సాపూర్ లో సంక్రాంతి సంబరాలు



**సిద్దిపేట అర్బన్,సిద్దిపేట టైమ్స్,జనవరి 14:**

సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వివిధ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, వాలీబాల్ పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించగా గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ముగ్గుల పోటీల్లో మహిళలు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందమైన రంగురంగుల ముగ్గులు వేయగా సర్పంచ్ బహుమతులు అందజేశారు. వాలీబాల్, క్రికెట్ పోటీల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. విజేతలకు గ్రామ పంచాయతీ తరఫున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రామసాగరం ఐలారెడ్డి మాట్లాడుతూ, పండుగలు గ్రామీణ జీవనానికి ఐక్యతను, ఆనందాన్ని తీసుకువస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఉప సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో గ్రామ యువత కీలక పాత్ర పోషించగా, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. బుస్సాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయని గ్రామస్థులు తెలిపారు.





# మల్లన్నను దర్శించుకున్న కమిషనర్ రష్మీ పెరుమాళ్

**జాతర ఏర్పాట్ల పరిశీలన**

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కమిషనర్ కు అర్చకులు స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాన్ని శేష వస్త్రాలను చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం కమిషనర్ జాతర పరిసర ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, కళ్యాణ వేదిక వద్ద భారీ కేడ్ల ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ప్రారంభమైన సందర్భంగా ఈ ఆదివారం (పట్నం వారం) జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటేష్, కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, కమిటీ సభ్యుడు సార్ల లింగం, చేర్యాల సీఐ రమేష్, కొమరవెల్లి ఎస్సై మహేష్, దేవాలయ విద్యుత్ ఏఈ భాస్కరరావు,ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ తో పాటు అర్చకులు ఉన్నారు.





## నిత్య ప్రసాద వితరణకు 1,00,116 రూపాయల విరాళం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం నిత్య ప్రసాద వితరణకు కరీంనగర్ కు చెందిన ఉప్పల కోటేశ్వరరావు స్వతంత్ర దంపతులు 1,00,116 రూపాయల విరాళాన్ని బుధవారం ఆలయ ఈవో వెంకటేష్ కు చెల్లించి రాజపోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఆ మొత్తాన్ని నగదు రూపంగా చెల్లించి రసీదు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని శేష వస్త్రములను చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకుడు చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యుడు సార్ల లింగం తదితరులు ఉన్నారు.



## జిల్లా పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

జిల్లా పద్మశాలి సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను పట్టణంలోని శ్రీ మార్కండేయ హనుమాన్ దేవాలయంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య, జిల్లా కార్యదర్శి దూడము వెంకటేశం, జిల్లా సభ్యుడు నాగుల వెంకటేశంల ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పద్మశాలి సమాజం అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ ఆదేశానుసారం ఆవిష్కరణ చేపట్టినట్లు తెలిపారు. సమాజంలోని పేదవారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటామని అన్నారు. గ్రామ ఉపసర్పంచులుగా ఎన్నికైన మలిపెద్ది మురళి, వట్టిపల్లి ఆగయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్, కార్యదర్శి గోనే శివకుమార్, కోశాధికారి ఆడెపు శంకర్, కోఆర్డినేటర్ నాగుల యశ్వంత్, ఇప్ప కాయల మల్లేశం, ఆడెపు పవన్, తాటి శ్రీనివాస్, తౌట రవీందర్, సిరిముల్లా పరమాత్మ, కుడిక్యాల నరేష్, కుడిక్యాల మోహన్, బొడ్డు సంతోష్, బింగి శ్రీనివాస్, కొంగరి శ్రీధర్ తో పాటు చుంచనకోట, ముస్త్యాల పద్మశాలి సంఘ సభ్యులతోపాటు 150 మంది పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

## తాజా, మాజీ ఎంఈఓ లకు సన్మానం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**



చేర్యాల నూతన మండల విద్యాధికారి బైర నరేందర్, విశ్రాంత మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్యలను సామాజిక సేవకులు మల్యాల వేణు మోహన్ గుప్తా, అందె అశోక్, కత్తుల భాస్కర్ రెడ్డి, తుమ్మలపల్లి అనిల్ లు బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు.



## వాలీబాల్ విజేతలకు బహుమతుల పంపిణీ

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించగా విజేతలకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి లు బహుమతి ప్రధానం చేశారు. పోటీలలో గజ్వేల్ టీం ప్రథమ బహుమతిని పొందగా ద్వితీయ బహుమతిని సిద్దిపేట టీం కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి నాయకులు పుర్మా ఆగం రెడ్డి, దాసరి క్రాంతి, మంజ మల్లేశం, వంగ జయప్రద, బందిగ రాకేష్ కృష్ణన్, రాజశేఖర్, అందె నాని, అల్లం రవి, భూమిని బాలరాజు సర్పంచులు రమేష్, కొమురయ్య, యాదగిరి తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అయ్యప్ప స్వామి స్వర్ణ ఆభరణాల ఊరేగింపు

**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అయ్యప్ప స్వామి వారి స్వర్ణ ఆభరణాల ఉరేగింపు నిర్వహించడం జరిగింధి. ఈ కార్యక్రమం పట్టణంలోని సంగమేశ్వర మందిరం నుండి ఆభరణాల ఊరేగింపు మొదలైయ్యింది , అటునుండి జాతీయ రహదారి గుండా శ్రీ దుర్గభవాని మందిరం వద్దకు వెళ్లి అటునుండి చెన్న బసవేశ్వర మందిరం నుండి నగర పుర వీధిల గుండా అయ్యప్ప మందిరం చేరుకోని సాయంత్రం స్వామి వారికి ఆభరణాల అలంకరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి ఆవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ వారు తగుజాగ్రత్తలు తీసుకున్నారు . ఈ స్వర్ణ ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో గోనే శంకర్ స్వామి, అశోక్ గౌడ్ స్వామి, సుధాకర్ స్వామి, నాయుడు స్వామి,అయ్యప్ప స్వాములు ,నగర పుర ప్రముఖులు,పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ,ప్రజలు శివస్వాములు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# జర్నలిస్టుల అర్ధరాత్రి అరెస్టు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు..!

- పోలీసులు సంయమనం పాటించాలి!
- పండుగనాడు భయభ్రాంతులకు గురి చేయడం తగదు!
- తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి!
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్

**సిద్దిపేట టైమ్స్ ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్‌లను పోలీసులు అర్ధరాత్రి వేళ అదుపులోకి తీసుకోవడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ పేర్కొన్నారు.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను నేరస్తుల మాదిరిగా అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం పత్రికా స్వేచ్ఛను నొక్కివేయడమే అని వారు అన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు విరుద్ధ మని పేర్కొన్నారు. జర్నలిస్టులపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం ప్రభుత్వానికి, పోలీసు యంత్రాంగానికి తగదు. అని అన్నారు.ఏదైనా అంశంపై వివరణ కోరాల్సి ఉంటే చట్టబద్ధమైన పద్ధతుల్లో నోటీసులు ఇవ్వాలి తప్ప, ఈ విధంగా భయభ్రాంతులకు గురిచేయడం సరికాదు అని ఖండించారు.అక్రమంగా అదుపులోకి తీసుకున్న దొంతు రమేష్, చారి, మరియు సుధీర్ లను ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల మాదిరిగా అర్ధరాత్రి ..అది కూడా పండుగనాడు అదుపులోకి తీసుకోవడం తగదు అని వారరు పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను క్షోభకు గురి చేయడం మంచిది కాదన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం తమ యూనియన్ ఎల్లప్పుడూ పోరాడుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని నేతలు స్పష్టం చేశారు. పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు నవాబు బుచ్చిరెడ్డి కన్నుమూత

**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లాతెలంగాణ మలిదశ వుద్యమకారుడు నవబు బుచ్చిరెడ్డి బుదవారం నాడు స్వర్గస్థులైనారు. తన జీవితాన్ని సర్వస్వం తెలంగాణ కోసం అంకితం చేసినటువంటి సీనియర్ జర్నలిస్ట్ అయినటువంటి నవాబ్ రాచిరెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కి ఎంతో సన్నితంగా ఉంటూ అందరికీ సమన్వయం చేస్తూ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఈరోజు స్వర్గస్తులైనారు.ఆయన మృధి పట్ల ఆయన సన్నిహితులు, శ్రేయోభిలాషులు,పలువూరు నాయకులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతి తెలియజేసారు.





# వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా గోదా రంగనాథ కళ్యాణం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

చేర్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదా రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ధనుర్మాస వ్రత 30 రోజుల పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైదిక సాంప్రదాయం ప్రకారం జరగగా చివరి రోజైన బుధవారం మంత్రోచ్చారణల మధ్య స్వామి అమ్మవారి కళ్యాణం జరిగింది. కళ్యాణ కర్తలుగా కల్కి రమేష్, మర్పడగా వెంకటేష్, నాగమల్ల బాలరాజు, బండి గోవర్ధన్ దంపతులు వ్యవహరించారు. ఆలయంలో వైదిక కార్యక్రమాలను రాజు స్వామి, రాము, హరీష్, బన్ను స్వాములు వ్యవహరించగా అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. దేవాలయ ప్రాంగణమంతా జై శ్రీమన్నారాయణ నామస్మరణతో మారుమ్రోగగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగారు.



# జీరో బిల్ పంపిణీ చేసిన ఎఈ

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జనవరి 14**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత కరెంటు బిల్లు సంబంధించిన బాండ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఏఈ గణేష్ అన్నారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు బాండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు మ్యాదరి నర్సింలు, ఊడేపు మల్లయ్య, మ్యాదరి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ నాయకులు

**సిద్దిపేట టైమ్స్, తూప్రాన్ /మనోహరాబాద్:-**

తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు అధ్యక్షుడు సతీష్ చారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ప్రతాప్ రెడ్డి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారి పేర్లు అన్వేష్ రెడ్డి, వినోద్ కుమార్, రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, సంతోష్ పొన్నాల, కృష్ణ, బొగ్గుల సత్యనారాయణ నల్ల శ్రీను, తప్ప నరేష్, తప్ప నాగరాజు, శ్రీకాంత్, బొడ్ల రాజు, నల్ల రాజు, రాములు, బాబు, హరీష్, భాను, బాలేష్, స్వర్గం రాజు, నరేష్, సాయి దుర్గ, పాపారావు, నర్సింలు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, అడవి సత్యనారాయణ, కే రాజు, చింతల అజయ్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ పట్టణం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి యువకులు చేరడాన్ని స్వాగతించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ లో దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధితో కేసీఆర్ తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చారన్నారు, కాంగ్రెస్ 2 సంవత్సరాల ప్రభుత్వంలో తూప్రాన్, గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లకు పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితి లో ఉందని ఎద్దేవా చేశారు.బిజెపి నుండి ఎంపి గా గెలిచిన రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గంకు ఇచ్చిన నిధులు గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. బిజెపి ఎంపీ రఘునందన్ రావు కేవలం మాటలకే పరిమితమని, పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రఘునందన్ రావు అని అందుకే బిజెపి నుండి చాలామంది బిఆర్ఎస్ లోకి వస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపీ కి మాటలు తప్ప చేతలు అభివృద్ధి చేయడం చేతకాదాని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమని తెలిపారు. కెసిఆర్ బిఆర్ఎస్ పాలన లో గజ్వేల్ మున్సిపాలిటీలో మరియు తూప్రాన్ మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని, కెసిఆర్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్,పాల రమేష్ గౌడ్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# దమ్ముంటే ఆధారాలతో రండి ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం

- గులాబీ నేతలకు కాంగ్రెస్ నాయకుల సవాల్
- మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి కోసమే బి.ఆర్.ఎస్ అసత్య ఆరోపణలు
- బీఆర్ఎస్ అవినీతి పాలన పై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జనవరి 14**

మంగళవారం మున్సిపల్ కమిషనర్ పై ప్రజాక్షేత్రంలో చేసిన అవినీతి ఆరోపణ వ్యాఖ్యల ను ఖండిస్తూ నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి పై ఆధారాలు తీసుకువస్తే ప్రజాక్షేత్రంలో ఎలాంటి చర్యలకైనా సిద్ధమని సవాలు విసిరారు. అలాగే, గత ఐదు సంవత్సరాల లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి మున్సిపల్ చైర్మన్గా పని చేసినప్పుడు ఐదు సంవత్సరాల లెక్కలు తీసుకుని వస్తే, ఈ రెండు సంవత్సరాలలో చేసిన లెక్కలలో అవినీతి వారి హయాంలో జరిగిందా వీరి హయాంలో జరిగిందా అనేది ప్రజలే తేలుస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో 131 మున్సిపాలిటీలు ఉండగా 130 మున్సిపాలిటీలు ఒకే కంపెనీ వద్ద స్ట్రీట్ లైట్లు కొనుగోలు చేయగా, ఒక రామాయంపేట పట్టణ మున్సిపాలిటీ మాత్రం ఇతరుల దగ్గర ఎందుకు కొనుగోలు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. మున్సిపల్ కు సంబంధించిన ప్రతి ఒక్క బిల్లు అదనపు కలెక్టర్ నుండి ఆర్డీవో స్థాయి వరకు పర్యవేక్షణ లో ఉండగా అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ప్రతి విషయం టెండర్ల ప్రక్రియ ద్వారానే జరుగుతుందని, ఇందులో అవినీతి ఎలా జరిగిందని వారు అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో ఏ పని కూడా టెండర్ల ద్వారా జరిగిన దాఖలాలు లేవని, వారి స్వంత లాభాల కే పెద్ద పీట వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 12 వార్డుల లో అద్భుతమైన ప్రగతి జరుగుతుందని, అభివృద్ధి ఇలాగే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.




గత బీఆర్ఎస్ పాలనలో పట్టణ మున్సిపల్ అభివృద్ధి శిలాఫలకాల వరకే చేరిందని, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో రామాయంపేట పట్టణ సుందరీ కరణ శరవేగంగా కొనసాగుతుందని, దానిలో భాగంగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, రామాయంపేట పట్టణ సుందరీకరణ, వార్డులలో సీసీ రోడ్లు, అండర్లైన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట జనవరి 14**

మెదక్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ ఘనంగా జరుగుతున్నాయి. రామయంపేట మండల పరిధి లోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటిసారి సర్పంచ్ గా గెలిచిన తర్వాత వచ్చిన మొదటి పండుగ సందర్భంగా గ్రామ మహిళలందరితో స్థానిక రామాలయం ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. గ్రామ ఆడపడుచులు అందరూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసారు. పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి పండుగ కూడా గ్రామంలో అందరితో కలిసి కుల మతాలకు అతీతంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి గ్రామ వార్డు సభ్యులు గ్రామ మహిళలు పాల్గొన్నారు





# విజేతలకు బహుమతులు అందచేసిన ఎస్ఐ శుభాష్ గౌడ్





**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ (తూప్రాన్ )**

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మనోహరాబాద్ మండలం లోని కొండాపూర్, కుచారం తదితర గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గాలిపటాలకు నిషేధిత మంజా వాడవద్దు అని గాలిపటం ఎగురావేసే తప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా కుచారం గ్రామంలో నేచర్ ఐకన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. అనంతరం విజేతలకు సర్పంచ్ చిత్ర బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం చిన్నారులకు గాలిపటాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులు యువత పాల్గొన్నారు.

# ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం

- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్
- Arrive Alive కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధ జనవరి 14**

ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "Arrive Alive" కార్యక్రమంలో భాగంగా రేగోడ్ మండలం చౌదరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్ గారు ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.ఇంటి ముందర వేసే ప్రతి ముగ్గు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విలువలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగాన్ని నివారించడం, రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ సూచికలను గమనిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని అదనపు ఎస్పీ . ఎస్. మహేందర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అదనపు ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య, గ్రామ సర్పంచ్ రాయిపల్లి సురేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముగ్గుల పోటీలు

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ (తూప్రాన్ )**

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బుధవారం బోగి సందర్భంగా మనోహరాబాద్ మండలం గౌతోజీగూడెం గ్రామంలో సర్పంచ్ పరుశబోయిన నాగరాజు, ఉపసర్పంచ్ యెర్ర నాగరాజు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలో ఉత్తమ ముగ్గు వేసిన విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందచేశారు. అనంతరం చిన్న పిల్లలకు గాలిపటాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, గ్రామ యువతీ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









# రంగుల హరివిల్లులో 19వ వార్డు



**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14**

సంక్రాంతి సందర్భంగా సిద్దిపేట పట్టణం అంబేద్కర్ నగర్ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలకి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది, ఈ ముగ్గుల పోటీలో దాదాపు 42 మంది మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు కొండం సంజీవ్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మీరు అనుకున్నవన్నీ జరగాలని కోరుకున్నారు. కార్మికుల అండగ సీపీఎం పార్టీ ఉంటుంది ఈ వార్డులో చాలామంది మున్సిపల్ కార్మికులకు ఉన్నారు పిఎఫ్ కోసం సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ వార్డులో అనేక సమస్యలపై సీపీఎం పార్టీ పోరాటం చేసిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ వార్డుల అనేక సమస్యలు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు వార్డులో చక్కగా రోడ్డుమీద నడుస్తున్నామంటే సిపిఎం పార్టీ పోరాటం వల్లనే రోడ్డు వేశారని గుర్తు చేశారు.అదేవిధంగా ముగ్గులు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో Ch బాలమణి గారు అర్బన్ కమిటీ కమిటీ సభ్యురాలు రాజమణి గారు నాయకులు అశోక్ రాజు రమేష్ పాల్గొన్నారు

# సంక్రాంతి సందర్భంగా క్రీడా–సాంస్కృతిక కార్యక్రమాలు హర్షణీయం

**– తొగుట సీఐ షేక్ లతీఫ్**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:**

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను నేటితరం తెలుసుకోవాలని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయిలో క్రీడా-సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు.బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామ ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా, గంగి యాదగిరి ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. పోటీలు ఉత్సాహభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన గంగి యాదగిరిని గ్రామస్థులు ప్రశంసించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఐక్యత, క్రమశిక్షణ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులు వెలువడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మక్‌పల్లి గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# టు కె రన్ విజేతలకు బహుమతుల ప్రధానం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జనవరి 14**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మీ గౌడ్ ఆధ్వర్యంలో పిల్లలకు టు కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పాఠశాలలో సెలవు సందర్భంగా పిల్లలకు ఫిట్నెస్ గా అల్లదకరంగా ఉండేందుకు టు కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పిల్లలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని అన్నారు. టు కె రన్ లో అండర్ 12 విజేతలు మొదటి బహుమతి దేశెట్టి రేవంత్, రెండవ బహుమతి మెట్టు శ్రీనిధి, మూడవ బహుమతి రుద్రారం సద్విన్ విజేతలుగా నిలిచారు. అండర్ 16 ఇయర్స్ విజేతలు మొదటి బహుమతి దొంతరమైన పవన్, రెండో బహుమతి నీరుటి నిఖిల్, మూడవ బహుమతి గుర్రాల రాఘవేంద్ర, విజేతలుగా నిలిచారు. టు కె రన్ లో గెలుపొందిన పిల్లలకు గ్రామపంచాయతీ ఆవరణలో బహుమతుల ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి లింగం, వంశి గౌడ్, వేణు గౌడ్, రమేష్ గౌడ్, లింగం గౌడ్, మద్దిగుంట శ్రీకాంత్ భూపతి తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట పట్టణం భారత్‌నగర్‌లో ఘనంగా భోగి సంబరాలు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14**

సిద్ది పేట పట్టణంలోని భారత్‌నగర్‌లో భోగి పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. భోగి మంటలు వేసి, పాటలు-డాన్సులతో ఆనందంగా తొలి రోజు సంబరాలను నిర్వహించారు. సంక్రాంతి పండుగలకు ఆరంభమైన తొలి రోజు భోగి. పాతదాన్ని విడిచిపెట్టి కొత్తదాన్ని ఆహ్వానించే సంస్కృతికి ప్రతీకగా భోగి పండుగను ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. తెల్లవారుజామునే గ్రామాలు, పట్టణాలు అన్నీ భోగి మంటలతో వెలుగొందాయి. ఇంటింటా పాత వస్తువులను భోగి మంటల్లో వేసి, కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో జీవితాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆడపడుచులు పుట్టింటికి చేరి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లలు కొత్త బట్టలు ధరించి భోగి మంటల చుట్టూ తిరుగుతూ సంబరపడ్డారు. పెద్దలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. మహిళలు ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేసి పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.భోగి పండుగ వ్యవసాయ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. పంటలు చేతికి వచ్చిన ఆనందంతో రైతులు దేవుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో భోగి మంటల దగ్గర పాటలు, హారతులు, పిల్లల ఆటపాటలతో ఉల్లాసభరిత వాతావరణం నెలకొంది. మొత్తంగా భోగి పండుగ పాత బాధలను దహనం చేసి, కొత్త ఆశలు, కొత్త సంతోషాలను ఆహ్వానిస్తూ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపింది.





# అస్మిత సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట క్రీడాకారుల పతకాలు..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జనవరి 14:**

హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీ పీ ఎస్), నాచారం వేదికగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ ఏ ఐ) - ఖేలో ఇండియా - అస్మిత సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల చెందిన 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. రిథమిక్ పెయిర్ విభాగంలో మనీష, పూజిత ద్వితీయ స్థానం సాధించి రజత పతకం గెలుచుకోగా, ట్రెడిషనల్ గ్రూప్ విభాగంలో ప్రసన్న, మనీష తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకున్నారు. వీరు త్వరలో ఢిల్లీ నందు నిర్వహించనున్న జాతీయ అస్మిత యోగాసన పోటీలలో పాల్గొననున్నారు.ద్వితీయ స్థానం సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.ఎనిమిది వేల చొప్పున, తృతీయ స్థానం సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.అయిదు వేల చొప్పున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పరిశీలకుడు రోహిత్ కౌశిక్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ పోటీలకు కాంపిటేషన్ డైరెక్టర్‌గా తోట సతీశ్ వ్యవహరించగా, టెక్నికల్ అఫీషియల్‌గా తోట సంధ్య విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఇంటింటికి గృహ జ్యోతి లేఖలు

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'గృహజ్యోతి' పథకం ద్వారా లబ్ది పొందుతున్న పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాసిన వ్యక్తిగత లేఖలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి గొడుగుపల్లి లో పంపిణీ చేశారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దాదాపు రెండేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ కానుకగా ఈ లేఖలను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్ ద్వారా ఆదా అవుతున్న మొత్తాన్ని పిల్లల చదువులకు, ఆరోగ్యానికి, కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. ఈ పథకానికి అయ్యే ఆర్థిక భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తోందని భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేశ్,రాజు,నాగరాజు,నరేష్,ప్రభాకర్, అశోక్,ఎల్లం తదితరులున్నారు.



# కోతులు తరిమే.. ఐడియా అదుర్స్

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జనవరి 14**

గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉండడం తో నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి వినూత్న ఆలోచనతో కోతులను తరిమేశారు. గ్రామంలో ఓ యువకుడినీ చింపాజీ వేషధారణలో గ్రామంలోని పురవీధుల గుండా తిప్పించి కోతులను తరిమేశారు. గ్రామాల్లో కోతుల బెడద అధికంగా ఉండడం తో ఈ ఆలోచన చేశామని సర్పంచ్ తెలిపారు.






# మెదక్ మున్సిపాలిటీ 10వ వార్డ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జనవరి 14**

పోలింగ్ కేంద్రాల్లాలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పదో వార్డు పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపోలింగ్ కేంద్రాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని . పోలింగ్ స్టేషన్ డిస్టెన్స్ తాగునీటి సౌకర్యం, ర్యాంపులు ఎండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడింది మొదలుకొని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వైద్యులు సమయపాలన పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జనవరి 14**

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు .బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ చేసి అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సిహెచ్సి హాస్పటల్ ను పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్యం అందాలని, వైద్యుల సమయ పాలన పాటించాలని, మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. నూతనంగా నిర్మించిన పిహెచ్ఎస్సి త్వరగా పూర్తి చేసి ప్రజల సేవలకు అందుబాటులో తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అలరించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- బహుమతులు అందజేసిన ఎస్సై బాలరాజు**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జనవరి 14**

రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మస్కూరి బాలరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని మహిళలకు గ్రామ పంచాయితీ వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట ఎస్సై ఆర్ బాలరాజు హాజరయ్యారు. గెలుపొందిన విజేతలు మొదటి బహుమతి మంద రిచా, రెండవ బహుమతి గొల్ల సౌమ్య, మూడవ బహుమతి చింతపంటి అంబికకు ఎస్సై బహుమతులు అందజేశారు. అంతేకాకుండా గ్రామంలోని చిన్న పిల్లలు 40 మందికి గాలిపటాలు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్లేట్స్ను పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు ప్రతి ఒక్కరు సీటు బెల్టు ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు యువతను మద్యపానం నుండి మత్తుపదార్థాల నుండి దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలన్నారు. సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ ముగ్గుల పోటీని విజయవంతం చేసిన మహిళలకు సహకరించిన గ్రామ యువతకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై బాలరాజును సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ యువత మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



## కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణి

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ (తూప్రాన్ ):-** స్వచ్ఛ గ్రామం కోసం నిత్యం కృషి చేస్తున్న పంచాయతి కార్మికుల సేవ వెలకట్టలేనిది అని కొండాపూర్ సర్పంచ్ నూకల రాము అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని కొండాపూర్ గ్రామ పంచాయతి కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. పంచాయతి సిబ్బంది తన వంతు సహాయం అందించినట్లు తెలిపారు. కార్మికులకు ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ రాము తెలిపారు.

## బాదిత కుటుంబానికిఆర్థిక సహాయం



**సిద్దిపేట టైమ్స్ – దౌల్తాబాద్:** గుండెపోటుతో అకాల మరణం చెందిన తోడేంగల కిషన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశామని కాంగ్రెస్ నాయకులు పాల రామా గౌడ్ తెలిపారు. బుధవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో తోడేంగల కిషన్ అకాల మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా పాల రామా గౌడ్ మాట్లాడుతూ తోడేంగల కిషన్ అకాల మరణం అత్యంత బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి విషాదకర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్నం యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈరమైనా యాదగిరి, జనార్దన్ రెడ్డి, బిక్షపతి, మహేష్, నర్సింలు, మురళి తదితరులు పాల్గొని కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**- ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**



**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సోషల్ రిఫార్మేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల పండుగ అయిన సంక్రాంతి రైతులకు ఆనందం, కుటుంబాలకు ఐక్యత, సమాజానికి సౌభ్రాతృత్వాన్ని అందించే మహత్తర పర్వదినమని ఆమె పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, యువత మంచి మార్గంలో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు నిలబడేలా ఈ పండుగ అందరికీ ప్రేరణ కావాలని తెలిపారు. అలాగే కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, కొత్త విజయాలు తీసుకురావాలని కోరుకుంటూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.



## వీరారెడ్డిపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు

**– విజేతలకు సర్పంచ్ సుగుణ బహుమతులు**

**సిద్దిపేట టైమ్స్, దౌల్తాబాద్:** సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రొయ్యల సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన రంగురంగుల ముగ్గులతో గ్రామాన్ని శోభాయమానం చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు గ్రామపంచాయతీ తరపున బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజలు ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని తిలకించారు.

## జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి ముప్పు

**- కూతురు రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నేత**



సిద్దిపేట టైమ్స్, నంగునూరు, జనవరి 14: వార్త ప్రసారం చేసిన కారణంతో ఎన్టీవీ జర్నలిస్టులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది భావప్రకటన స్వేచ్ఛ, మీడియా స్వాతంత్ర్యంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా పేర్కొన్నారు. ఎన్టీవీలో ప్రసారమైన ఒక వార్తకు బాధ్యులని ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, సీనియర్ జర్నలిస్టులు పరిపూర్ణాచారి, సుధీర్‌తో పాటు మహిళా జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్యగా పేర్కొన్నారు. ఎన్నికల ముందు హక్కుల పరిరక్షణ, స్వేచ్ఛకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ హామీలను విస్మరించడం తగదన్నారు. జర్నలిస్టులను నేరస్తుల వలె అరెస్ట్ చేయడం పోలీసు దౌర్జన్యానికి నిదర్శనమన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:** దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్‌పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మామిళ్ల సత్తయ్య తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మాచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.3,000 నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటుందని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత ఎల్లం,శివలింగం,సిద్దగౌడ్, రమేష్, రామచంద్రం,స్వామి తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలున్నారు.










# తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులు

**-మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14:** సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి పదవ వార్డులో కౌన్సిలర్ బింగి బాలలక్ష్మి రాజేశం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎముకల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులు తీర్చిదిద్దారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల మనం అంతా ఒకటే అన్న భావన ప్రతి ఒక్కరులో కలుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించినందుకు కౌన్సిలర్ను అభినందించారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి..

**- సర్పంచ్ ల్ ఫోరం అధ్యక్షుడు " పర్స "**

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, జనవరి 14:** మానసిక ఉల్లాసంగా క్రీడలు ఎంత దోహదపడతాయని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పర్స దేవరాజ్ అన్నారు. బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు... ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మెన ఆంజనేయులు, వార్డు సభ్యులు సోమరపు రమేష్, మధు, ఆంజనేయులు, నాగరాజ్, మహేష్, గ్రామ పెద్దలు కరుణాకర్ రెడ్డి, సురేష్‌రమేష్, వరప్రసాద్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జనవరి 14:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రహదారి భద్రత నియమాలను ప్రతిబింబించే ముగ్గులు వేశారు. హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ పి. శంకర్ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలు పాటించి ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఆర్టీఏ మెంబర్ డాక్టర్ లక్కరసు సూర్య చంద్ర వర్మ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యాలు, అసోసియేషన్ సభ్యులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.




## గాజులపల్లిలో భోగి పండగ సంబరాలు

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:** భోగి పండగ సందర్భంగా మండల పరిధిలోని గాజులపల్లి గ్రామం పోతుగంటి వారి వాడలో ఉన్న బొడ్రాయి వద్ద భోగి మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజ స్వామి పాల్గొని భోగి మంటలు వెలిగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ భోగి పండగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామస్తులంతా ఐక్యంగా పండుగలను జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగి పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పిందని గ్రామస్తులు తెలిపారు.



# సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోవాలి

**- నియోజకవర్గ ప్రజలకు భోగి, కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు**

**- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జనవరి 14** నియోజవర్గ ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సంక్రాంతి మొదటి రోజు కొత్త బియ్యం, చెరకు, కొత్త పంటలతో వంటలు చేసి, ముగ్గులు వేసి, గంగిరెద్దుల వారిని, హరిదాసులను ఆహ్వానించి దానాలు చేయడం అనవాయితీగా వస్తున్న ఈ పండుగలో నుమ రోజు పశువులకు ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ఈ విధంగా, సంక్రాంతి కేవలం ఒక రోజు పండుగ కాదు, ఇది ప్రకృతికి, పంటలకు, జీవితానికి సంబంధించిన ఎన్నో సానుకూల మార్పులకు, శుభాలకు ప్రతీక అని డాక్టర్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. ప్రతి ఏటా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ వేళా పండుగను ప్రజలు అనంతపురం జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు డాక్టర్ రోహిత్ రావు సంక్రాంతి భోగి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



## అక్రమ అరెస్టులను తీవ్ర స్థాయిలో ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు.మహిపాల్ రెడ్డి



సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14 మహిళా ఐఏఎస్ అధికారిపై మీడియాలో ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు సత్తు.మహిపాల్ రెడ్డి బుధవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్' పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు. సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్ధాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని తెలిపారు .సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు. జర్నలిజం వృత్తిలో సరైన వేతనాలు లేకపోయినా...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాల పై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు.

## బుస్సాపూర్ లో సంక్రాంతి సంబరాలు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14** సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వివిధ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, వాలీబాల్ పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించగా గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ముగ్గుల పోటీల్లో మహిళలు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందమైన రంగురంగుల ముగ్గులు వేయగా సర్పంచ్ బహుమతులు అందజేశారు. వాలీబాల్, క్రికెట్ పోటీల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. విజేతలకు గ్రామ పంచాయతీ తరపున బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రామ సాగరం ఐలారెడ్డి మాట్లాడుతూ, పండుగలు గ్రామీణ జీవనానికి ఐక్యతను, ఆనందాన్ని తీసుకువస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంతో పాటు సంప్రదాయాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఉప సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల నిర్వహణలో గ్రామ యువత కీలక పాత్ర పోషించగా, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. బుస్సాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయని గ్రామస్థులు తెలిపారు.







# కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదు

**- సిపిఐ పాటల సిడి ఆవిష్కరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్,జనవరి 14:**



కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి వామపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయిత సంఘం (అరసం) ఆధ్వర్యంలో కవి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన " చలో ఖమ్మం" ఆరు గీతాలతో కూడిన సిడిని పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూం భవన్ లో బుధవారం అరసం కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ఉజ్జని రత్నాకర్ రావు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రముఖ సినీ దర్శకులు బాజ్జీ, పాటల రచయిత గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లీ ఉల్లా ఖాద్రీ, అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్, ప్రజానాట్య మండలి నాయకులు పి. వెంకటచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ నాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత స్థానాన్ని పోషించారని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని, ఆ తర్వాత దేశ అభివృద్ధిలో ప్రజల ఆర్థిక స్వావలంభన కోసం సంక్షేమ పథకాల అమల్లో కూడా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ పాటలను రచించడం అభినందనీయమన్నారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని ప్రజల్లో తమ పాటలు, రచనల ద్వారా చైతన్యం నింపిన ఘన చరిత్ర ఇప్టా, ప్రజానాట్య మండలిదేనని అన్నారు. ఈ దేశంలో సినీ రంగం వెల్లుగోందడానికి ఇప్టానే కారణమని ఆయన తెలిపారు. కవులు కళాకారులు తమ పాటలు, రచనల ద్వారా ప్రజలను మరింత చైతన్యపర్చేవిధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాజ్జీ మాట్లాడుతూ కొంత మంది దోపిడీదారులకు, పెట్టుబడిదారులకు నిలయమైన సినీ రంగంలో నిలదొక్కుకుని మొక్కవోని దీక్షతో తనకు పోరాటం చేసే శక్తిని ఇచ్చింది ప్రజానాట్యమండలేనని అన్నారు. కార్యక్రమంలో గాయకులు డాక్టర్ సూర్యప్రకాశ్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**సిద్దిపేట టైమ్స్, చిన్నకోడూరు, జనవరి 14**



*చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యాకర్త అయినా ఎర్ర సుతారి మల్లయ్య కుటుంబానికి చేయూతగా చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ 50 కిలోల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో వున్నా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకొని తోచిన సహాయం చేసినప్పుడే ఒక నాయకునీగా జీవితం పరిపూర్ణమవుతుందా న్నారు అంతేకాకుండా కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని తెలియజేసారు ఈ కార్యక్రమంలో,రామంచ గ్రామ సర్పంచ్ ఎర్ర భవాని నవీన్ కుమార్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, మండల నాయకులు గొట్టిపర్తి చందు, రామంచ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దూది ఎల్లా రెడ్డి,కొమ్మురాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు చింతల దత్తు , నారాయణరావుపేట నర్సింలు, జంగాపల్లి స్వామి, భోగి కనకయ్య, కొమ్ము కనకయ్య, కొమ్ము రాజేల్లయ్య,మారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని వర్షిణి మృతి కేసులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి, ఫోక్సో కేసు నమోదు చేయాలి

**- డిబిఎఫ్ బిఎస్ పి డిమాండ్**

**సిద్దిపేట టైమ్స్, సికింద్రాబాద్, జనవరి 14**

మారేడుపల్లి జూనియర్ కళాశాల దళిత విద్యార్థిని మృతి కేసులో లెక్చరర్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి, ఫోక్స్ చట్టాల కింద కేసులు నమోదు చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,బిఎస్ పి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు జోగు ఈశ్వర్ లు డిమాండ్ చేశారు. కళశాల కు ఆలస్యంగా వచ్చిన విద్యార్థి ని వర్షిణి ని అడగగా పిరియడ్స్ వచ్చిందని చెప్పగా చూపించు మని....మి బతుకులు ఇంతే అని తోటి విద్యార్థుల ముందే అవమానించిన ఇద్దరు లెక్చరర్ ల పైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లెక్చరర్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. బాధితులతో కలిసి లెక్చరర్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి, ఫోక్సా కేసు నమోదు చేయాలని మారేడు పల్లి సిఐ కి పిర్యాదు చేసారు.





# బహుమతుల ప్రధానం..

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, జనవరి 14:**

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు ప్రధాన చేశారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో మెరుపుల శ్రీనివాస్ గౌడ్ స్మారకర్థం నిర్వహించిన ముగ్గుల పోటీలో వార్డులోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతిగా కర్నాల విద్య శ్రీ ప్రవళిక, ద్వితీయ బహుమతిగా లోకాని హారిక, బోల్గాని సారిక, తృతీయ బహుమతిలుగా దివిటి రాణి, ఎర్వ లావణ్య, పుష్పాల సుకన్య, అఖిల, విజేతలుగా నిలిచారు. వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీ నిర్వాహకులు మెరుపుల సాయికుమార్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నర్మెట ఏసురెడ్డి, వనం రమేష్, వనం అశోక్, కారంపూడి రవి, పిఈటీ దేవరాజు, గాజుల భాస్కర్, సందీప్, కరటే బురాని శ్రీకాంత్ తోపాటు మెరుపుల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సిద్దిపేటలో భోగి సంబరాలు



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14**

సిద్ది పేట పట్టణంలోని రాఘవేంద్ర నగర్ వీధి నెంబర్ -2లో భోగి పండుగను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి పండుగ మనలోని చెడును కాల్చివేయాలనే సందేశాన్ని ఇస్తుందని, మనసులోని ద్వేషాన్ని తొలగించి ప్రేమాభిమానాలు పెంపొందించుకోవాలని కాలనీ పెద్దలు తెలిపారు. భోగి సంబరాలు కాలనీలో ఆనందోత్సాహాలతో కొనసాగాయి.

# బొమ్మరిల్లు కట్టి పిల్లల ముచ్చట తీర్చి



**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ :**

సంక్రాంతి అంటే సంబురాల అంబరం. పాడి పంటలతో ఇళ్ళు కళకళలాడుతుండగా, పిండి వంటలతో, పిల్లల ఆటపాటలతో పల్లెలు ఆనందాల హరివిల్లులా దర్శనమిస్తయి. కానీ ఉరుకుల పరుగుల ప్రస్తుత తరుణంలో ఎవరికి సమయం దొరకడం లేదు. మాట వరుసకు పండగ జరుపుకోవడం తప్పితే అసలైన సంబరం కనిపించడం లేదు. ముఖ్యంగా మట్టి తో బొమ్మరిల్లు కట్టి, గురుగులతో పిల్లల ఆట అదో మరువలేని జ్ఞాపకం. పల్లెల్లో బొమ్మరిల్లు ఆనవాలు కరువైన తరుణంలో మండల పరిధిలోని శౌరీపూర్ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు చెన్న రాజు తమ పిల్లల కోసం మట్టితో బొమ్మరిల్లు కట్టి, సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలి అంటే రేపటి తరానికి వాటి గొప్పదనం తెలియజెప్పాలని కోరారు. ఆనాటి జ్ఞాపకాలు అసలైన ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భోగి శుభాకాంక్షలు

**సిద్దిపేట టాప్స్ దౌల్తాబాద్:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపినట్లు ఎమ్మార్పీఎస్ మండల సభ్యులు అంగడి జలంధర్ మాదిగ తెలిపారు. రాయపోల్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఆయన శుక్రవారం ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా అంగడి జలంధర్ మాదిగ మాట్లాడుతూ భోగి పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించినట్లు తెలిపారు. అలాగే దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు.



# యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి : సర్పంచ్ అశోక్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ రాయపోల్**

యువత క్రీడల్లో రాణించాలని తిమ్మకపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం గ్రామంలో గంగి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటిలో ఆయన పాల్గొన్నారు అంతరం వారు మాట్లాడుతూ క్రీడలు యువతి యువకులకు మానసిక ఆనందనిస్తాయని తెలిపారు . గెలుపొందిన వారికి తోగుట సిఐ లతీఫ్ ,రాయపోల్ ఎస్సై మానస, చేతుల మీదుగా బహుమతులు అందించారు .కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ,మరియు వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకే బీఆర్ఎస్ భీఫామ్ ఇవ్వాలి..!

**సిద్దిపేట , టైమ్స్, దుబ్బాక, జనవరి 14:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమంలో కీలకంగా పనిచేసి కేసులకు జైలకు వెళ్లిన తుక్కయ్య గారి బాల్ రెడ్డి కి బీఆర్ఎస్ బీఫామ్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరుతున్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... తనకు ఊహ తెలిసినప్పటి నుండి ఉద్యమ సమయములో కేసీఆర్, కెపిఆర్ ఏ పిలిపించిన గత 20 సంవత్సరాల నుంచి ఒకే పార్టీ, ఒకే జెండా పట్టుకొని కరుడు గట్టిన కార్యకర్తగా పని చేసిన వ్యక్తిని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఏ పదవి ఆశించకుండా నిజాయితీగా పని చేస్తున్నా నాయకుడి అని తనను గుర్తించి ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన కు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్ 6వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా బిఫామ్ ఇవ్వాలని కోరుతున్నారు.

## జర్నలిస్టు ల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం...



- ప్రజాపాలన అంటే జర్నలిస్టులను అరెస్ట్ చేయడమా...
- ప్రజాప్రభుత్వమంటే ఇదేనా..?
- కె. రంగాచార్య అధ్యక్షులు TUWJ (IJU ) సిద్దిపేట జిల్లా శాఖ

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14**

NTV జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణాచారి, సుధీర్, మహిళా జర్నలిస్టు ల అక్రమ అరెస్ట్ ను TUWJ (IJU ) సిద్దిపేట జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది.. న్యూస్ ఛానల్ లో వచ్చిన ఒక వార్తకు వీరిని బాధ్యులను చేస్తూ అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికం.. గత ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ గా హక్కుల పరిరక్షణ.. స్వేచ్ఛ అనే అంశాలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు..ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం లో విఫలం అయిన రేవంత్ రెడ్డి ఏడో గ్యారెంటీ గా ఇచ్చిన హక్కుల పరిరక్షణ హామీని కూడా విస్మరించాడు. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా.. సోషల్మీడియా లో పోస్ట్ పెట్టినా.. ముఖ్యమంత్రి వైఖరిని ఎవరు వ్యతిరేకించినా.. మాట్లాడినా వారిని అరెస్ట్ చేయడం.. అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం.. అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది.. తాజాగా NTV లో ఒక వార్త ప్రసారం చేశారనే కారణం తో ఆఛానల్ ఇన్ పుట్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు దొంతు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పరిపూర్ణా చారి.. సుధీర్.. మరో మహిళా జర్నలిస్టు ను అప్రజాస్వామికంగా అరెస్ట్ చేశారు.. దొంతు రమేష్ తన కుటుంబం తో కలిసి బ్యాంకాక్ వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ కు వెళ్లిన క్రమంలో పోలీసులు ఎయిర్ పోర్టు కు వెళ్లి ఒక క్రిమినల్ ను అరెస్ట్ చేసిన విధంగా ఆయనను అరెస్ట్ చేశారు... మిగతా జర్నలిస్టులను వారి ఇంటికి అర్ధరాత్రి వెళ్లి ఇంటి తలుపులను ధ్వంసం చేసి తీవ్రవాదుల మాదిరి అరెస్టు చేశారు.. ఒక వార్త ప్రసారం చేశారనే కారణంగా వాస్తవాలు తెలుసుకోకుండా జర్నలిస్టు లను ఇలా అరెస్టు చేయవచ్చా.. ప్రజా పాలన అంటే ఇదేనా...? ప్రజా ప్రభుత్వం అంటే ఇట్లానే ఉంటుందా..?వార్త తప్పు అని భావిస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇతర ప్రజాస్వామిక పద్ధతులను అవలభించవచ్చు. జర్నలిస్టు సంఘాల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవచ్చు. వార్త ప్రసారం చేసిన NTV యాజమాన్యం, ఎడిటర్ కూడా ఆవార్త ప్రసారం పట్ల క్షమాపణ కోరింది.. అయినా ప్రభుత్వ పెద్దలు ఉద్దేశ్యపూర్వకంగా వారిని సమయం కాని సమయంలో అరెస్టు చేయడం.. పండుగ అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్ కు తరలించడం పోలీసుల దౌర్జన్య చర్యకు నిదర్శనం. ప్రభుత్వ పెద్దల ఒత్తిడి తోనే ఈ అరెస్టులు జరిగినట్టు తెలుస్తోంది. ఇది పూర్తిగా భావ ప్రకటనా స్వేచ్ఛ పై.. మీడియా స్వాతంత్ర్యం పై.. పత్రికా స్వేచ్ఛ పై జరిగినదాడి గానే భావించాల్సి వస్తుంది..ఈ అక్రమ అరెస్టు ను TUWJ (IJU ) తీవ్రంగా ఖండిస్తున్నది.. అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. వారిపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.. లేని పక్షం లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము..

## ఎన్నికల్లో నిజాయితీగల వ్యక్తిని గెలిపించుకోవాలి..!



- ఓటుకు నోటు అమ్మకొవద్దు
- దుబ్బాక మున్సిపల్ ఎన్నికల బరిలో " కత్తెర "...?

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, జనవరి 14:**

మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుకు, మద్యానికి బానిసై అభివృద్ధి చేసే వారిని ఆదరించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి, వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తానని 18వ వార్డు బరిలో ఉన్న అభ్యర్థి కత్తెర నవీన్ (సీనియర్ జర్నలిస్టు ) ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం మాట్లాడుతూ... ఓటర్లు నోటుకు.. క్వార్టర్ కు బానిసై మీ అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దని, ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని, అభివృద్ధి చేసే వ్యక్తికి, నిజాయితీగల వ్యక్తికి, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు పోటీలో ఉంటున్నట్లు, మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డు ప్రజలకు తాగునీరు సమస్య, సీసీ రోడ్డులను, మురికి కాల్వలను, వృద్దులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు ఫించన్ సౌకర్యం కోసం అందిచెందుకు కృషి చేస్తానని, విద్యుత్ సమస్యలతోపాటు ఇతర సమస్యలు దిశగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు గెలిచిన 3 నెలల్లో తీరుస్తానని తెలిపారు. ఆదరించి అభివృద్ధి చేసే తనకు అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ మహిళ వచ్చిన..జనరల్ వచ్చిన పోటీలో ఉంటున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**సిద్దిపేట టైమ్స్ ములుగు జనవరి 14**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ములుగులో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఇందులో ముగ్గురిని ఎంపిక చేసి ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైస్ థర్డ్ ప్రైస్ తో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడపల నరసింహారెడ్డి, కడపల కృష్ణారెడ్డి, తీగుళ్ల కుమారు, మంద వెంకటేశం, కడపల నరేందర్ రెడ్డి, కూతాడి శ్రీనివాస్, దండే లక్ష్మారెడ్డి, దండే ముత్యం రెడ్డి, ముత్యాలు, సాయి, భరత్ రెడ్డి, మంద యాదగిరి,లు కలిసి ఈ ముగ్గుల పోటీని నిర్వహించారు. ములుగు లోని ముగ్గుల పోటీల్లో పాల్గొన్నటువంటి మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులపై హర్షం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి పండుగ కుటుంబ సమైక్యతకు ప్రతీక



- బీజేపీ నేత వెంకటేశం

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14:**

సంక్రాంతి పండుగ రైతుల కృషికి ప్రతీకగా, కుటుంబ సమైక్యతను చాటే మహత్తర పండుగ అని బీజేపీ జిల్లా నేత తొడుపునూరి వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.





## లోక కళ్యాణార్థం హిజ్రాల ఆధ్వర్యంలో బోనాలు

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14
సంక్రాంతి పీడ దినాల వలన ఎలాంటి చెడు జరగకూడదు అని హిజ్రాల ఆధ్వర్యంలో ఇంద్రమ్మ కాలనీ నుండి ఎల్లమ్మ తల్లికి బోనాలు తీశారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ సమయంలో పీడ దినాలు ఉంటాయని జనాల విశ్వాసం అలాంటి పీడ దినాలలో ప్రజలకు ఎలాంటి హాని జరగకూడదని లోక కళ్యాణార్థం బోనాలు తీశామని హిజ్రాల అధ్యక్షురాలు సునీత తెలిపారు.ఈ కార్యక్రమం లో రజిని, ప్రశాంతి కరిష్మా, అంకిత, చిన్నారి నవీన్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట టైమ్స్, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కైట్ ఫెస్టివల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.స్థానిక నాయకులతో కలిసి గాలి పటాలు ఎగురవేశారు .ఈ సందర్భంగా మంత్రి హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ... నిన్న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ జరిగింది. 40 దేశాలు పాల్గొన్నాయి.వందల మంది కైట్ ప్లేయర్స్ వచ్చారని అన్నారు.1200 స్వీట్లు,పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేశారు.వచ్చే ఏడాది లోపు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు టూరిజం స్పాట్ గా మార్చుకుంటాం. వచ్చే సంక్రాంతి కి ఇక్కడ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఏర్పాటు చేసుకుందాం.మహా సముద్రం గండి ,సర్దార్ పాపన్న గుట్టలు , భైరవ స్వామి గుడి , అర్బన్ పార్క్ , రాయికల్ వాటర్ ఫాల్స్ , ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం , కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం ,గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్ట్ తో హుస్నాబాద్ టూరిజం ,ఉపాధి , విద్య, అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుంది.రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండగ జరుపు కోవాలని అన్నారు.

## కాషాయ జెండా ఎగరవేయాలి

- హుస్నాబాద్ బీజేపీ నాయకులు

**సిద్దిపేట టైమ్స్ . హుస్నాబాద్ :**




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం హుస్నాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యం లో హుస్నాబాద్ మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్క కార్యకర్త వార్డ్ వారీగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు బండి సంజయ్ కుమార్ మరియు కేంద్రం నుంచి పట్టణ అభివృద్ధికి కేటాయించిన నిధుల గురించి తెలియజేసి గెలుపు దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, సెన్సార్ బోర్డు మేంబర్ లక్కిరెడ్డి తిరుమల, సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ విద్యాసాగర్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శులు తగరం లక్ష్మణ్ ,రాయికుంట చందు, తోట సమ్మయ్య ,కాయిత అరుణ్ రెడ్డి , పెందుట భూశంకర్ చారి , పోలోజ్ రవీందర్,అడ్వకేట్ విలాసాగరం మురళీమోహన్, తిరుపతి, ఎర్రోజు సాయి కృష్ణ, ఆషాడం శ్రీనివాస్, ఎర్రవెల్లి ప్రశాంత్, దొంతర వేణి సాంబరాజు,లకవత్ శారద, గుళ్ళపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**సిద్దిపేట టైమ్స్ తొగుట జనవరి 14**

యువకులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ పాగాల శోభ కొండల్ రెడ్డి అన్నారు .గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటిలో ఆయన పాల్గొన్నారు .అనంతరం పోటిలో గెలుపొందిన వారికి సీఐ లాతిప్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభ కొండల్ రెడ్డి, రాంపూర్ సర్పంచ్ రవీందర్, మేకల రమేష్,ఉప సర్పంచ్ తిరుపతి, నాగరాజు, మరియు కొమ్మెర పవన్ కుమార్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, అనిల్ కుమార్,అడ్వకేట్ అడ్వకేట్ ముచ్చర్ల ఆంజనేయులు ,బాలరాజు,భరత్ తేజ, మల్లేశం, బిక్షపతి,సీత రమేష్, వినోద్, భాస్కర్, హరీష్,సుమన్, పెద్ద ఎత్తున గ్రామ యువత కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ప్రజల జీవితాల్లో భోగి భోగ భాగ్యాలు... సంక్రాంతి కొత్త కాంతి.... కనుమ కనువిందుగా...

- సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు ..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జనవరి 14**

సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని... పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు.. ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు.. ప్రజలందరికి శుభం చేకూరాలని , ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు... సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు దృష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని హరీష్ రావు సూచించారు....